

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 05 నవంబర్ 2025 పేజీలు : 04


# భక్త కనకదాసు విగ్రహావిష్కరణ, రాష్ట్ర జయంతోత్సవాలను జయప్రదం చేయండి



శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాలలో సభ వేదిక వివరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యే సురేంద్రబాబు



జయంతోత్సవాలకు హాజరవుతున్న భక్త ప్రజలకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

- జయంతోత్సవాలకు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు హాజరు
- సుమారు 50 వేల దాకా భక్త ప్రజలు పాల్గొనే అవకాశం
- శ్రీ భక్త కనకదాసు రాష్ట్రోత్సవాలన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపీలు అంబికా, బికే పార్థసారథిలు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం నవంబర్ 4 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం వేదికగా ఈనెల 8వ తేదీ శ్రీ భక్త కనకదాసు విగ్రహ మహోత్సవంతో పాటు భక్త కనకదాసు జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ జగదీష్,జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బి కే పార్థసారథి లతో కలిసి శ్రీ భక్త కనకదాసు విగ్రహం వద్ద సభాస్థలి ఏర్పాటు హాజరయ్యే భక్త జనం కోసం అవసరమైన ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు తో పాటు ఎంపీలు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు అందరికీ సౌకర్యంగా ఉండేటువంటి ఏర్పాట్లు పై సంబంధిత అధికారులతో కలిసి రూపొందించిన పర్యటన వివరాల మ్యాపును పరిశీలించడంతోపాటు ప్రత్యక్షంగా సభ వేదిక ఏర్పాటును కూడా అధ్యయనం చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు సభాస్థలికి చేరుకునే మార్గాన్ని పరిశీలించారు. వేడుకలకు రాష్ట్ర యువనేత నారా లోకేష్ బాబు విచ్చేస్తున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో జనం వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన బార్కెట్లను కూడా ఏర్పాటు చేసే అంశాన్ని సూచించారు. అనంతరం ప్రజా వేదికలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బి కే పార్థసారథి, జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ లతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కురుబ సామాజిక వర్గం ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణతో పాటు రాష్ట్ర పండుగ ఉత్సవాన్ని కళ్యాణదుర్గం లో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు అడిగిన వెంటనే అంగీకరించి కళ్యాణదుర్గం వచ్చేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు అంగీకరించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కళ్యాణదుర్గం లో ఈనెల 7వ తేదీనే నారా లోకేష్ బాబు కళ్యాణదుర్గం చేరుకుంటారని, సాయంత్రం కార్యకర్తలు నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని కార్యకర్తలతో ముఖాము ఖి నిర్వహిస్తారన్నారు. అంతేకాకుండా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు నాయకులకు ప్రశంసా పత్రాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం 8వ తేదీ కంబదూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించే పండుగ కార్యక్రమంలో నారా లోకేష్ బాబు, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 4550 వేల వరకు భక్త ప్రజలు హాజరవుతున్నట్లు భావిస్తున్నామని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం శాల వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ కులాల ప్రజలే నివసిస్తున్నారని అందువల్ల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. కళ్యాణదుర్గంలో మహర్షి వాల్మీకి విగ్రహంతో పాటు శ్రీ భక్త కనకదాసు విగ్రహం భవిష్యత్తులో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలనే సంకల్పం ఉందన్నారు. అలాగే అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని 20 సంవత్సరాల దళితుల కలను నెరవేర్చేందుకు కృషి సాగుతుందన్నారు. యాదవులకు కూడా కమ్యూనిటీ హాల్ నిర్మించి ఆలోచన ఉందన్నారు. ఇలా అన్ని సామాజిక వర్గాలను అభివృద్ధి చేసే దిశలో ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ బీకే పార్థసారథి జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అకుంఠిత దీక్ష దీక్షలతో నిర్వహించబోతున్న శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ రాష్ట్ర పండుగ విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకారంతో దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కంబదూరు రామ్మోహన్ చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ బీకే పార్థసారథి పార్టీ అధ్యక్షులు వెంకటశివ యాదవ్

# 7, 8 తేదీల్లో కళ్యాణదుర్గానికి మంత్రి నారా లోకేష్ రాక

- 7వ తేదిన మహిళలతో ప్రత్యేక సమావేశం
- 8వ తేదిన కనకదాసు విగ్రహం ఆవిష్కరణ
- భారీ ఏర్పాట్లలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ యువనేత, మంత్రి నారాలోకేష్ ఈ నెల 7, 8 తేదీల్లో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వస్తున్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆహ్వానం మేరకు మంత్రి నారాలోకేష్ ఇక్కడికి వస్తున్నారు. 7వ తేది రాత్రి కళ్యాణదుర్గంలోనే బస చేయనున్నారు. 7వ తేదిన సాయంత్రం కళ్యాణదుర్గంలో ఆ నియోజకవర్గంలోని మహిళా మణులతో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఏర్పాటు చేసే ప్రత్యేక సమావేశంలో మంత్రి నారాలోకేష్ పాల్గొననున్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న లక్ష్యంతో వారికి దిశ దశను మంత్రి నారాలోకేష్ ద్వారా తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సురేంద్రవబాబు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 7వ తేదినే పార్టీ క్రియాశీలక కార్యకర్తలను కూడా కలుసుకుని, ఆ రోజు రాత్రి క ళ్యాణదుర్గంలోనే బస చేయనున్నారు. 8వ తేదిన కురుబ కులస్తుల ఆరాధ్య దైవమైన కనకదాసు జయంతి ఉత్సవాలలో కళ్యాణదుర్గంలో మంత్రి నారాలోకేష్ పాల్గొననున్నారు. ఇందులో భాగంగా ఎక్కడా లేని విధంగా కళ్యాణదుర్గంలో కనకదాస సర్కిల్లో 9.50 అడుగులతో తయారు చేసిన కనకదాస విగ్రహాన్ని కూడా మంత్రి నారాలోకేష్ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా కళ్యాణదుర్గంలోని కంబదూరు రోడ్డులో కనకదాస సర్కిల్ను అభివృద్ధి చేసేందుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు భారీ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే కళ్యాణదుర్గంలో వాల్మీకి సర్కిల్ ఉంది. వాల్మీకి సర్కిల్ను కూడా ఇంకా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వాల్మీకులతోపాటు కురుబలు కూడా ఎక్కువగా ఉన్నందున కళ్యాణదుర్గంలోని కంబదూరు రోడ్డులో భారీ కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంత్రి నారాలోకేష్ చేతులు మీదుగా ఆవిష్కరింప చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. అందులో భాగంగా మంత్రి నారాలోకేష్ కళ్యాణదుర్గం రాక ప్రోగ్రాం కూడా ఖరారైంది. మంగళవారంలో మంత్రి నారాలోకేష్ పర్యటన విజయవంతం చేయాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ డి.జగదీష్, ఇతర అధికారులతో పాటు టిడిపి నాయకులు అవినాష్, తేజ, బోరంపల్లి ఆంజినేయులు తదితర ముఖ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. 7, 8 తేదీల్లో జరగబోయే కార్యక్రమాలను మంత్రి నారాలోకేష్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు గట్టి పట్టుదలతో ఉన్నారు.



నారా లోకేష్



సురేంద్రబాబు


సిద్దేశ్వర స్వామి సన్నిధిలో కలెక్టర్ విశేష పూజలు
పంట పొలాలను సందర్శించని అధికారులు 4 >>


# రైతుల కష్టాలు ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా

- కరువు మండలాల ప్రకటనలో జిల్లాకు తీరని అన్యాయం
- కట్టప్పల మాటలతో వ్యక్తిగత ఆరోపణలా
- కూటమి నేతలు అవినీతిపై ప్రశ్నిస్తే బురదజల్లే రాజకీయం చేస్తారా
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త**

జిల్లాలో రైతుల కష్టాలు కూటమి ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల పెట్టిన పంటలు కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అయితే కరువు మండలాల ప్రకటనలో అనంతపురం జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించక పోవడంతో జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. సత్యసాయి జిల్లా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే జిల్లాలో ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోయినా జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేక పోయారని ఆయన ప్రశ్నించారు. కరువు మండలాలుగా ప్రకటిస్తే రైతాంగానికి రైతు కూలీలకు రానున్న రోజుల్లో మేలు జరిగే అవకాశం ఉందన్నారు. అన్ని తెలిసినా ప్రజా ప్రతినిధులు తమ వ్యక్తిగత ఆదాయంపై దృష్టి కేంద్రీకరించారు తప్పా రైతులను ఆదుకోవాలన్న ఆలోచన కనీసం చేయడం లేదని విమర్శించారు. జిల్లా అధికారులు సైతం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు కళ్ల తెరిచి కరువు మండలాలుగా ప్రకటించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు జిల్లాలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అవినీతి, దౌర్జన్యాలు, కబ్జాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనకు 450 ఎకరాలు ఉన్నాయని ఆరోపించారని ఆ భూములు ఎక్కడున్నాయో చూపిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. తమ కుటుంబం సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నా ప్రజా సంక్షేమం కోసమే పని చేశామని, తమ చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిదని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెలే య్ దగ్గుపాటి ప్రసాద్ కబ్జాలు, దౌర్జన్యాలు, డబుల్ రిజిస్ట్రేషన్లపై ప్రజలంతా బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు. ఆయన దౌర్జన్యాలపై వారి పార్టీ నేతలే చర్చిస్తున్నారని గుర్తించాలన్నారు. మా పార్టీలోని ఒకరిద్దరు కట్టప్పలు చెప్పిన మాటలు వింటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని కట్టప్పల బెదిరింపులకు, మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మీ దౌర్జన్యాలు, అక్రమార్జనలపై పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. బెదిరింపులతో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండదని ఆయన స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోభిలేసు, ఎస్సీ సెల్ నగరాధ్యక్షులు పసలూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద మైనింగ్ లీజుల్లో లైడర్, డ్రోన్ ప్రయోగం





ఓఎంసీ ఏజీకే మైనింగ్ లో సరిహద్దుల ను గుర్తిస్తున్న లైడర్, ఐదు మైనింగ్ లీజుల్లో సరిహద్దుల నిర్ధారణకు డ్రోన్ ఉపయోగిస్తున్న సర్వే బృందం

**డి.హిరెహాళ్ నవంబరు 4 ప్రభాతవార్త**

ఆటో కర్ణాటక, ఇటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వివాదాస్పదమైన ఆరు ఇనుప గనుల లీజుల్లో అంతర్రాష్ట్ర సరిహద్దుల రాళ్ల గుర్తింపుకు ఆరవ లీజులో లైడర్, మరో ఐదు లీజుల్లో డ్రోన్ ప్రయోగించి సర్వే నిర్వహించారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల పరిధిలోని మలపనగుడి సర్వే నెంబర్ వన్ లోని ఓఎంసీ టైం లేదని గాలి జనార్ధనరెడ్డి కి చెందిన అంతరగంగమ్మ మైనింగ్ లీజులోని 68.5 హెక్టార్లలో డ్రోన్ సర్వే ముగించిన సర్వే బృందం అధికారులు లైడర్ సర్వే నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎత్తయిన ప్రదేశాలు, పొదల్లో డ్రోన్, సర్వే బృందం నిర్ధారించలేని సరిహద్దు రాళ్ళను సమగ్రంగా(లోతుగా) లైడర్ పరికరం ద్వారా మైనింగ్ లీజులోని సరిహద్దురాళ్ళను గుర్తించి నిర్ధారించేందుకు లైడర్ సర్వే చేపట్టారు. మరో సర్వే బృందం సభ్యులు ఓబులాపురం పరిధిలోని సర్వే నంబర్ వన్ లో గాలి జనార్ధన రెడ్డి కి చెందిన ఓఎంసి1లోని 25.98 హెక్టార్లు, ఓఎంసీ 2 లోని 39.5 హెక్టార్లు, ఏఎంసి లోని 6.5 హెక్టార్లు, హెచ్. సిద్దాపురం సర్వేనెంబర్ వన్ లో మహాబలేశ్వరప్ప కు చెందిన వైఎం మైనింగ్ లోని 20.24 హెక్టార్లు, ఎస్.కె. మోడీకి చెందిన బి ఐ ఓ పి మైనింగ్ లోని 27.12 హెక్టార్లు మైనింగ్ లీజుల్లో సరిహద్దు రాళ్ల నిర్ధారణకు సర్వే బృందం డ్రోన్ సర్వేను నిర్వహించారు. ఈ ఐదు మైనింగ్ లీజుల్లో రోడ్ సర్వే మరో రెండు రోజులు పట్టనుంది. ఏజీకిలో లైడర్ సర్వే బుధవారం కూడా చేపట్టనున్నట్లు సర్వే బృందం అధికారుల ద్వారా తెలిసింది. వివాదాస్పద మైనింగ్ లీజుల్లో సరిహద్దు రాళ్ల నిర్ధారణకు డ్రోన్, లైడర్ సర్వే లు పూర్తి చేసేందుకు మరో నాలుగు రోజులు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సర్వేలు సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ డీడీలు జయరాజ్, సూర్యారావు ల ఆధ్వర్యంలో మండల సర్వేయర్ రవితేజ, కళ్యాణ్ దుర్గం ఫారెస్ట్ రేంజర్ ఆఫీస్ సార్ రామచంద్రుడు, డి ఆర్ ఓ దామోదర్ రెడ్డి, గనులు భూగర్భ శాఖ సర్వేయర్లు, వీఆర్ఏ ఫణి తదితరులు ఈ సర్వేలో పాల్గొన్నారు.



# హంద్రీనీవా సుజలస్రవంతి పంప్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

- నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



హంద్రీనీవా కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోనిఖి మణూర్ గ్రామంలో చెరువు, హంద్రీనీవా సుజలస్రవంతి పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి మంగళవారం స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం. ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అధికారులు లతో కలిసి పరిశీలించారు. చెరువు సామర్థం, పంపు హౌస్ పనితీరుపై సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

మడకశిర నియోజకవర్గానికి అవసరమైన నీటిని అందించేందుకు చెరువును బలోపేతం చేయాలని, తదనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంపుహౌస్‌లోని మోటార్లు, వాటి పనితీరును ఎమ్మెల్యే రాజు, జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అధికారులు పరిశీలి ంచారు. పంప్ హౌస్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని పంప్ హౌస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్ర మంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ,కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వక్క మార్కెట్ స్థల పరిశీలన చేసిన కలెక్టర్

- వక్క తోట, వక్క ప్రాసెసింగ్ పరిశీలన



వక్క మార్కెట్ స్థల పరిశీలన దృశ్యం



వక్క తోటలు పరిశీలిస్తున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కాచికుంట, ఉదుగూరు గ్రామాల మధ్యలో వక్క మార్కెట్ ఏర్పాటుకు 10 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామి లు మంగళవారం పరిశీలించారు. ముఖ్య ంగా ఈ ప్రాంత వక్క రైతులు మార్కెట్ సౌకర్యం లేక కర్ణాటక ప్రాంతానికి వెళ్లి పడుతున్న ఇబ్బందులను గుర్తించి మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్నట్లు వారు అనం తరం రైతు ఏంజారప్ప తోటలో వక్క, తమలపాకు పరిశీలించడం జరిగింది. అనంతరం ఉదుగూరుగ్రామంలో ప్రకాష్ ఇంటి ఆవరణంలో జరుగు తున్న వక్క ప్రాసె సింగ్ సెంటర్ ను ఈ సందర్భంగా రైతులకు ఉప యోగపడే విధంగా రుణ సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేయాలని డి ఆర్ డి ఏ పి డి నరసయ్యకు ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహిం చినారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రైతులు శివ రుద్రప్ప ,నరసి ంహామూర్తి,, కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్‌లు ఈ ప్రాంతంలోరైతులు సాగు చేస్తున్న పంటలపై వివరించారు. జీరో కల్టివేషన్ మరియు ప్రకృతి వ్యవ సాయం పట్ల వివరించారు. రైతుల్లో అవగాహన కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ రైతులకు వివరించారు. త్వరలోనే హంద్రీనీవా కాలువ ల ద్వారా చెరువులకు కృష్ణ జలాలను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు దీని ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు చేకూరు తుందని వివరించారు. అమరాపురం మండలం లో దాదాపు నాలుగు గంటల పాటు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు సుడిగాలి పర్యటన నిర్వహించి ఈ ప్రాంత రైతుల సమస్యలను తెలుసుకున్నారు.



వక్క ప్రాసెసింగ్ పరిశీలిస్తున్న దృశ్యం


రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి
33వ నెంబర్ రేషన్ షాపును తనిఖీ చేసిన డిఎస్ఓ 4 >>

## సీఏ పలితాలలో సత్తా చాటిన యువకుడు


రంజిత్ రెడ్డి

హిందూపురం టౌన్ నవంబర్ 04 ప్రభాతవార్త

హిందూపురం మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన రంజిత్ రెడ్డి సోమవారం విడుదలైన సిఏ ఫలితాలలో సత్తా చాటాడు. నక్కలపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి మొదటిసారి సిఏ పరీక్ష రాసి 164 మార్కులు సాధించాడు. 2024 మే నెలలో గ్రూప్ 2 పరీక్షలలో కూడా ఒకే ప్రయత్నంలో ఈ యువకుడు ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డికి గ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు ఫుల్ సౌకర్యాలు నిల్

**ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఒకే గదిలో అరకొరగా, మంచి నీటిసౌకర్యం,వంటగది నిర్మాణం లేదు..ప్రహరీ గోడ నిర్మాణం సూన్యం..**

శెట్టూరు, నవంబర్ 04 ప్రభాతవార్త

ప్రభుత్వం విద్య విషయంలో నాణ్యమైన సౌకర్యాలు పౌష్టికమైన ఆహారం విద్యార్థులకు అందించి మంచి చదువును విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందు కెళ్తుంది. అయితే మండల పరిధిలోని బలపంపల్లి గ్రామం ఎంపి పి ప్ర భు త్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు నిల్ అనే చెప్పవచ్చు ఎందుకంటే.. వంటగదిని మొదలుకొనివిద్యార్థులు త్రాగే నీటి కొరతవరకు ప్రతీదీ అసౌకర్యంగానే కనిపిస్తుంది. పగిలిపోయిన కుళాయిలు,పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవటంతో,కుక్కలుపశువులు పాఠశాల ఆవరణాన్ని తమ సొంతం చేసుకొని దుర్గంధంగామరుస్తూన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని అక్కడివిద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీటీసీ జియల్. నింగప్పలుతెలిపారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు దృష్టికి పలుమార్లు తెలిపిన ఫలితం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు.


పగిలిపోయిన కుళాయిలు


ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులు

## కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి..!

**కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున**

కనేకల్లు నవంబర్ 04 ప్రభాత వార్త

శ్రీ కనకదాసు 538వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన జయంతి వేడుకలు కళ్యాణ్ దుర్గం లో శ్రీ భక్త కనకదాసు కాంస విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండలం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీ కనకదాసు ఆశ్రమ నందు ఆయన కురుబ కులస్తులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కురువసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే చోరువ మేరకే సొంత నిధులతో కళ్యాణ్ దుర్గం లో హిందూపురం బైపాస్ రోడ్డు సర్కిల్ నందు శ్రీ భక్త కనకదాసు తొమ్మిదడుగుల కాన్స విగ్రహం ఏర్పాటు చేయనట్లు తెలిపారు. శ్రీ కనకదాసు జయంతి ఉత్సవాలను ప్రభుత్వపరంగా జరుపుకోవడం హర్షనీయమన్నారు. ఈ కనకదాసు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్రఐటీవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విచ్చేయునట్లు ఆయన తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీ శనివారం ఉదయం 9 నుండి 10 గంటల లోపు శ్రీ కనకదాసు విగ్రహ ఆవిష్కరణ ఉంటుంది కావున రాయదుర్గం నియోజకవర్గంలోని కురువ సభ్యులు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు ఆలూరు చిక్కన్న తిప్పేస్వామి కవిత నరసింహులు తిమ్మరాజు నాగరాజు ఆంజనేయులు మంజు తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న కురవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున

## బిజెపీ ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం

కుందుర్పి, నవంబర్ 4, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం బీజేపీ మండల కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్ హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం బిజెపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి స్వదేశీ స్టిక్కర్లను అతికించారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి భారతదేశ ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గంగాధర, మాజీ మండల అధ్యక్షుడు సజ్జల వెంకటేష్, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాతన్న, మహంతపురం రవి,వన్నూరుస్వామి, మంజునాథ్ కృష్ణ ,కిరణ్ పాల్గొన్నారు.

## రైతులను వెంటనే ఆదుకోండి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బెలుగుప్ప మండల కమిటీ**

బెలుగుప్ప, నవంబర్ 4 ప్రభాతవార్త

కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం మండల కమిటీ డిమాండ్ డిమాండ్ చేశారు. బెళుగుప్ప మండలని కరువు మండలంలో చేర్చాలని స్థానిక తహశీల్దారు అనిల్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ ఇతర పంటలు సకాలంలో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఖరీఫ్‌లో పంటలు సకాలంలో వర్షాలు రాక విత్తనం వేయాలో వద్దు అని రైతులు దిక్కుతో పరిస్థితుల్లో పంటలు సాగు చేశారు జులై ఆఖరిలో ఆగస్టులో కురిసిన వర్షాలకు పంటలు సాగు చేసిన పంట దిగుబడులు పూర్తిగా తగ్గాయన్నారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించి జిల్లాలో ఉన్న రైతు కూలీలను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## అంగన్వాడీ భవనాలకు మోక్షమెన్నడో...

**అసంపూర్ణాంగా అంగన్వాడీ భవన నిర్మాణ పనులు**

**ఆగిన నిర్మాణ పనులు ముందుకు సాగేనా!!**

**చిన్న బలపంపల్లి, ములకలేడు, చెర్లోపల్లి, బచ్చేహళ్లి, గ్రామాల్లో అసంపూర్తిగా ఆగిన భవన నిర్మాణాలు**

శెట్టూరు, నవంబర్ 04 ప్రభాతవార్త

మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. మరిన్ని సొంత భవనాలు. అసంపూర్తిగానిర్మాణాలలో ఉన్న నాలుగు భవనాలు పూర్తైఐతేగానికొంతమేర సమస్య పరిష్కారం కాదు.కూటమి ప్రభుత్వం అధికారంలో అయినావీటిపై నివేదిక కోరి అర్ధాంతరంగా ఆగిపోయిన భవనాలకు మోక్షం కలుగుతుందేమోనని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో మొత్తం59అంగన్వాడీ కేంద్రాలున్నాయి వాటిలో సొంతభవనాల్లో నడుపుతున్నవి29 ఉన్నాయి.అద్దె లేకుండా పాఠశాలలభవనాల్లో కమ్యూనిటీభవనాల్లో నిర్వహిస్తున్నవి 10ఉన్నాయి.అద్దె భవనాల్లోనిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు 20 ఉన్నాయి.అద్దె భవనాల్లో పిల్లలు ఆడుకోటానికి సరైన సౌకర్యాలు ఆటస్థల ఉండకపోయిన అద్దెమాత్రం ప్రతినెల 2000రూపాయలు ఇంటి యజమానుడికిఇవ్వాల్సిందే. అయితే కేంద్రాల్లోఉన్న ప్రధానసమస్యలు అద్దెభవనాలు, ఉచిత భవనాలలోఅంగన్వాడీ కేంద్రాలు నిర్వహిచటం వల్ల పౌష్టికాహారం, సరుకులు,గుడ్లు,నిలువచేసుకోవటానికి ఇబ్బందులు ఎదురౌతు న్నాయి. మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు ఉత్పన్నమోతున్నా యి.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, స్పందిస్తారా లేదా అన్నది వేచిచూడాల్సిందే.


బచ్చేహళ్లి,చెర్లోపల్లిలో ఆగిపోయిన అంగన్వాడీ భవనాలు



## వ్యవసాయ సాంకేతిక రంగంపై అవగాహన

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ చంద్రాయుడు పేర్కొన్నారు. కళ్యాణ్ దుర్గం పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.ఎ అర్థశాస్త్ర విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ యాజమాన్య సాగు వ్యవసాయ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ శాస్త్రవేత్త బాలాజీ నాయక్ కంది సాగు, ఉద్యాన, హార్టికల్చర్ పంటలు ఏ విధంగా సాగు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర ఆధ్యాపకులు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శేషయ్య, శ్రీధర్ ,శ్యాం ప్రసాద్, మోనిక, వెంకటేష్, విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ చంద్రాయుడు

## నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు


నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

గుమ్మఘట్ట నవంబరు 4 ప్రభాతవార్త

వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. మంగళవారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న,సభ్యులు, మిత్రులతో కలిసి గుమ్మగట్ట మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నారు. మల్లాపురం వారి పెండ్లి పిలుపు మేరకు శ్రీనివాసులు దంపతుల ఆహ్వానంతో వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు మానస, నిజగుణ లను ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ ట్రైలర్ రఘు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, గుండా మేస్త్రీ మారెన్న, పై తోట ముత్తయ్య, మిత్రులు పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులు విద్య భద్రతపై అవగాహన సదస్సు: సిడిపిఓ నాగమణి

కనేకల్లు నవంబర్ 04 ప్రభాతవార్త

బాలికలు వారి హక్కులు విద్య భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ నాగమణి బాలికలకు సూచించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవ మాసోత్సవ అవగాహన కార్యక్రమాలలో భాగంగా కనేకల్ మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ ఈదినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం బాలికల హక్కులు ఆరోగ్యం, విద్య, భద్రత మరియు సమాన అవకాశాలపై సమాజంలో అవగాహన కల్పించడం అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని నెల రోజులపాటు గ్రామ సచివాలయాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ,బాలికల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపు మరియు సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు బాలికలు ప్రతి రంగంలో ముందంజలో ఉండేలా వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, ఫోక్స్ చట్టం బాలికా శక్తి దేశ శక్తి అనే నినాదంతో సమాజం ప్రతి బాలికకు గౌరవం రక్షణ మరియు విద్యను అందించడానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నాను అన్నారు. ప్రతి తల్లిదండ్రి బాలికను సమానంగా ప్రేమించి, చదివించి, స్వావలంబన దిశగా తీసుకువెళ్లడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలి. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్లు జి ఈశ్వరమ్మ, గీత మహిళా సంరక్షణ కార్యదర్శిలు కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిడిపిఓ నాగమణి

## పాలకమండలి డైరెక్టర్ కు సత్కారం


అశ్వతమ్మ ను సత్కరిస్తున్న దృశం

హిందూపురం నవంబర్ 4 ప్రభాతవార్త

సూగురు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన పాలక మండలి డైరెక్టర్ అశ్వత్తమ్మ ను జనసేన నాయకులు ఉమేష్, చక్రవర్తి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఘనంగా సన్మానం చేశారు. ఇతర కమిటీ సభ్యులకు పలువురు పూలమాలలు శాలువాలు వేసి సన్మానించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం




నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. విద్యార్థి సంఘం చేపట్టిన జీపు యాత్ర మంగళవారం గుత్తికి చేరింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరమేష్, అధ్యక్షుడు గిరి, రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని ఆరోపించారు. స్థానిక బిసి వెల్ఫేర్ హాస్టల్‌కు అదనపు గదులు నిర్మించాలని, ప్రభుత్వం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌యాదవ్, భీమేష్, వంశీ, శివ, బాలాజీ, విజయ్, జనార్ధన్, చరణ్, అశోక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 46 అక్రమ మద్యం బాటిళ్లు సీజ్ -ఇరువురు అరెస్ట్

గుత్తి, నవంబర్ 4 ప్రభాతవార్త


అక్రమ మద్యంనస్వాధీనం చేసుకున్న దృశ్యం

గుత్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పామిడి మండలంలో మంగళవారం సిఐ ఉమాదేవి ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి గ్రామంలో ఓబులేసు అనేవ్యక్తివద్ద 16మద్యంబాటిళ్లు, నెమల్లపల్లి గ్రామంలో లక్ష్మన్న అనే వ్యక్తి వద్ద 30 మద్యం బాటిళ్లతో పాటుగా ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకుని నిందితులను అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ గోపాల్, ఈఎస్‌టిఎఫ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

రాయదుర్గం రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో మంగళవారం కార్తీక మహోత్సవంలో భాగంగా ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే పంచామృతాభిషేకం కుంకుమార్చన పుష్పాలంకరణ వస్త్రఅలంకరణ తదితర పూజలు చేశారు. కార్తీకమాసంలో భాగంగా సాయంత్రంవేళలో రథంపై ఆంజనేయ స్వామిని ప్రతిని ప్రతిష్టించి గ్రామ పురవీధుల్లో నంది కోళ్ల ను యువకులు నృత్యాలతో ఊరేగింపును నిర్వహించారు. ఈ రథోత్సవం చూడడానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమతమం మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తాదులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గాజుల దుకాణాలు బొమ్మల అంగళ్లు వెలిశాయి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## ఆర్థికసాయం అందచేసిన లక్ష్మీనారాయణయాదవ్

-చిలమత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త


ఆర్థికసాయం అందచేస్తున్న లక్ష్మినారాయణయాదవ్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిలమత్తూరు ఎస్‌సి కాలనీకి చెందిన ముత్యాలప్ప చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మినారాయణయాదవ్ ఆర్థిక సాయం అందచేశారు. గత 10 రోజుల క్రితం టేకులోడు క్రాస్‌లో ఆటో ప్రమాదంలో ముత్యాలప్పకు గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు లక్ష్మినారాయణయాదవ్‌ను కలిసి ఆర్థిక సాయం కోరగా వెంటనే స్పందించిన ఆయన వైద్యం ఖర్చులకు గాను 5వేలరూపాయలు ఆర్థికసహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దీంతో ముత్యాలప్ప కుటుంబసభ్యులు లక్ష్మినారాయణయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను అరికట్టండి

**-మహిళల అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**-ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్

ఉరవకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో వీధివీధిన విచ్చలవిడిగా వెలసిన మద్యం బెల్టు షాపులను తొలగించాలని సీపీఐ పార్టీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) అనంతపురం జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యంబెల్టు షాపులకారణంగా గ్రామాల్లో యువత అనేకమంది మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డుప్రమాదాలకు గురైప్రాణాలు పోగొట్టుకోవడమో లేక అంగవైకల్యం పొంది కుటుంబాలకు కష్టనష్టాలకు గురి చేయడమో జరుగుతోందన్నారు. మద్యం కారణంగా అనేక పచ్చటి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని కష్టపడి సంపాదించిన డబ్బును మద్యానికి ఖర్చు పెట్టుకుంటున్నారన్నారు. మద్యంవల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కనీసం మద్యం బెల్టు షాపులనైనా నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మహిళల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీను అమలుచేయాలని, ఉచితగ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం పథకాల్లో లోటుపాట్లను సరిచేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం సామాన్య వర్గాలకన్నా ఉద్యోగులు, సంపన్న వర్గాలకు ఎక్కువగా ఉపయోగపడుతోందన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి చిరు వ్యాపారాలు చేసుకోవడానికిగాను బ్యాంకులనుండి రుణాలు అందించాలన్నారు. మహిళలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కల్పించాలని, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మహిళలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఆహారం, ఆరోగ్యం, భద్రతను కల్పించాలని కోరారు. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక :** ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఉరవకొండ నియోజకవర్గం నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతిప్రసాద్ తెలిపారు.నియోజకవర్గ కన్వీనర్‌గా నూర్జహాన్, కో కన్వీనర్లుగా అశ్వర్థమ్మ, నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా సంజమ్మ, రజియాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ నాయకులు గెన్నె మల్లేష్, పురిడి తిప్పయ్య, రైతు సంఘం నాయకులు వరప్రసాద్, మహిళా సమైఖ్య నాయకురాలు యశోదమ్మ పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

బెలుగుప్ప, నవంబర్ 4 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెళుగుప్పకు చెందిన విద్యార్థులు అండర్ -14 కబడ్డీకి హరి సాత్విక్ 8వ తరగతి, అండర్-17 కబడ్డీకి మాణిశ్వర సాయి పదవ తరగతి ఒకటవ తేదీ ఆవులదట్లలో జరిగిన కళ్యాణ దుర్గం డివిజనల్ పోటీలలో ఎంపికై అనంతపురం జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడి గోపాల్ రెడ్డి తెలియజేశారు. మీరు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ రుద్రన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పిడి తదితరులు

## చెకు ముకి టాలెంట్ టెస్ట్ కి విద్యార్థులు ఎంపిక

కొత్తచెరువు నవంబర్ 4 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థులు దృశ్యం

కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను మంగళవారం ఉపాధ్యాయులు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు వారిలో షణ్ముఖ కుమార్, సంతోష్ కుమార్, జస్వంత్ కుమార్ రెడ్డి జట్టుగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గోపాల్ ఉపాధ్యాయులు అభినందించారు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించాలని కోరారు.

## ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజనప్రసాద్

గుత్తి, నవంబర్ 4 ప్రభాతవార్త

ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుత్తికి చెందిన అంజనప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.


రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్

## కల్లూరులో వైకాపా రచ్చబండ కార్యక్రమం

**-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ**

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లూరులో మంగళవారం వైకాపా మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైకాపా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైకాపా నియోజకవర్గ నేత వేణురెడ్డి మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేసి అందులో ఐదు కళాశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే ఎన్‌డిఏ ప్రభుత్వం మెడికల్ కళాశాలలన్నింటిని ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తోందన్నారు. పేదలకు వైద్యాన్ని పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తోందన్నారు. 2029లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ప్రతి వైకాపా నాయకుడు, కార్యకర్త గ్రామీణ ప్రాంతాల నుండి పార్టీ బలోపేదానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంజనరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, వరుణ్‌రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీంద్రారెడ్డి, విజయ్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తిప్పన్న, మండల బిసి సెల్ అధ్యక్షులు రామాంజి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




కోటి సంతకాలు చేపడుతున్న దృశ్యం , కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా నేత వేణురెడ్డి

## ప్రభుత్వము ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - పిఆర్‌టియు నేతల డిమాండ్



సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని పలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు సంఘ సభ్య నమోదు కార్యక్రమం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జి.తిమ్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి టి.చంద్రశేఖర్ రెడ్డిలు ఉపాధ్యాయులను వారి పాఠశాలలలో కలిసి పలు విద్యారంగ సమస్యలను, ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్య లను గురించి చర్చించారు. ఈ సందర్భముగా వారు పలు ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రస్తుతం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్న పిఇటి పరీక్ష నుండి మినహాయింపు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, వెంటనే పిఆర్‌సి కమిషన్ నియమించి, ఆర్‌ను ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అంతేకాక చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఇఎల్‌ఎస్, పిఎఫ్ తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు ఎంవి.శివారెడ్డి, లక్ష్మినారాయణ, వెంకటనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి మాక్ అసెంబ్లీ విద్యార్థులను సిద్ధం చేయాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల స్థాయి కాంన్స్టిట్యూషన్ డే కాంపిటీషన్స్‌లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులతో నియోజకవర్గస్థాయిలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారులు సూచించారు. అందుకుగాను ఆయా నియోజకవర్గాలకు పోటీల ఇన్చార్జిలుగా నియమించబడవారు ఆయా నియోజకవర్గాలలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో కోఆర్డినేట్ చేసుకోవాల్సి ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఇన్చార్జిలు ఆయా మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులను పిలిపించుకుని శాసనసభ నిర్వహించే విధానం గురించి చర్చించాలి. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి అసెంబ్లీలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్, శాసనసభ నాయకుడు(సీఎం), ఉప నాయకుడు( డిప్యూటీ సీఎం), శాసనసభ వ్యవహా రాల మంత్రి మొదలకు వారి నియామకం, ప్రమాణ స్వీకారం మొదలగు అంశాలు. శాసనసభ కార్యకలాపాలలో భాగంగా క్వశ్చన్ అవర్, జీరో అవర్ చర్చలు, వాయిదా తీర్మానాలు, బిల్లుల ఆమోదాలు, బాయ్‌కాట్ చేయడం, మార్షల్స్‌కు అనుమతి ఇవ్వడం మొదలు అంశాలు పైన చెప్పినవే కాకుండా ఇంకా మీకు అవగాహన ఉన్న ప్రతి అసెంబ్లీ వ్యవహారంపై నియోజకవర్గ స్థాయిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుకుని విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని జిల్లా శాఖ అధికారులు తెలియజేశారు.

నియోజక వర్గంలో మాక్ అసెంబ్లీ నిర్వహించుట కొరకు రేపు అనగా 5-11-2025 నియోజక వర్గ స్థాయిలో పోటీ పడిన మండల స్థాయి టాప్ 3 విద్యార్థులకు వారి వారి సోషల్ టీచర్స్ తర్ఫీదు ఇచ్చి 6-11-2025 వ తేదీ మధ్యాహ్నం నియోజక వర్గ స్థాయి మాక్ అసెంబ్లీ నిర్వహించాలి. సోమవారం అనగా 10-11-2025 జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ నిర్వహించడం జరుగుతుంది.

**వేను విల్ బి ఇంటిమేట్ లేటర్ :** జిల్లాస్థాయి మాక్ అసెంబ్లీకి కూడా నియోజకవర్గస్థాయి మాక్ అసెంబ్లీలో పాల్గొన్న వారందరూ హాజరు కావాలి. జిల్లాస్థాయి మాక్ అసెంబ్లీలో శాసనసభలో ఉండే అందరూ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్షం, విపక్షం, రిజిస్ట్రార్ లు, మార్షల్ ఇలా అన్ని రకాల ఎంపికలు జరుగుతాయి. ప్రతి నియోజకవర్గానికి ఒకటి లేదా రెండు మంత్రిత్వ శాఖలు కేటాయించబడును. వాటిని నియోజకవర్గంలో మొదటి మూడు స్థానాలు వచ్చిన వారిలో ఆ శాఖకు ఎవరు న్యాయం చేయగలరో నిర్ణయించుకుని వారిని ఎంపిక చేసి తర్ఫీదు ఇవ్వాలి. మిగతావారు ప్రతిపక్షంలో నో, విపక్షంలో నో, ఎమ్మెల్యేలు గానో ఏదో ఒక రూపంలో ఉంటారు. ఆ శాఖలకు సంబంధించిన ప్రశ్నలు, సమాధానాలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో రూపొందించుకోవాలి. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులు, అభివృద్ధి, సమస్యలు, నివారణోపాయాలు, ముఖ్యంగా సొంత నియోజకవర్గానికి సంబంధించినవి ఇలా అన్ని విషయాలపై తర్ఫీదు ఇవ్వాలి. 100పైన విద్యార్థులతో భారీగా నిర్వహించబోయే విద్యార్థుల మాక్ అసెంబ్లీ విజయవంతమై అనంతపురం జిల్లా అధికారులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు అభినందనలు రావడంలో మీరు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. అయితే ఆసక్తి ఉన్న ఇతర ఉపాధ్యాయుల సహకారం తప్పక తీసుకోగలరని సూచించారు.

## సంగమేశ్వరస్వామి దేవాలయంలో లక్షదీపారాధన

### - కార్తీక పున్నమి సందర్భంగా జ్వాలతోరణం



దేవాలయంలోని మూలవిరాట్ పార్వతీ పరమేశ్వరులు జోడి లింగాలు



సంగమేశ్వర స్వామి దేవాలయం.

కూడేరు, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసియున్న జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయములో కార్తీక పున్నమిని పురస్కరిం చుకొని ఆలయ అధికారులు అర్చకులు స్వామి వారి భక్తాదులు బుధవారం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శిం చుకోవడానికి జిల్లాలోని నలమూలల నుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకొని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి పార్వతీ పరమేశ్వరులను భక్తిశ్రద్ధలతో అభిషేకాలు వివిధ రకాల పుష్పాలతో శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామిని పూజిస్తారు. ముఖ్యంగా కార్తీకమా సంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష దీపారాధన, జ్వాల తోరణం కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలన్ని మగువ ఫ్యాషన్ మాల్, గోకుల మైన్స్ ఎక్సూసివ్ పొన్నగంటి రవి మోహన్ వీరి కుటుంబ సభ్యుల సహాయ సహకారముతో అలాగే ఆకులేటి పొనుగంటి ఆర్య వారి అన్నదాన సత్రంలో తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## పేద విద్యార్థులకు వరం

### - ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి అంబికా



ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని కెఎస్‌ఆర్ బాలికల జూనియర్, ఒకేషనల్ కళాశాలలో ఎంపీ నిధు లు కింద ఇచ్చిన మాట ప్రకారం నిలుపుకొని, అతి తక్కువ సమ యంలోనే పేద విద్యా ర్థులకు మంచినీటి వసతిని అందించాలని 1,800 మంది విద్యార్థుల కోరిక మేరకు, శనివారం రూ.5 లక్షల తో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ఎంపీ అంబిక లక్ష్మినారాయణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడు తూ.. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు పేద విద్యార్థులకు వరం లాంటిదన్నారు. మంచి నీటిని ఉపయోగించుకొని సు దూర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి నీటిని తాగడానికి, పేద విద్యార్థులకు అందుబాటులో తీసు కొని వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నం, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఇంజనీర్, ఉపాధ్యాయులు, రైల్వే డిఆర్సి మెంబర్ శివప్రసాద్, హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్య రామ్, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యం

### - ఎస్కేయూ రెక్టార్ జి.వెంకట్ నాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్కేయూ రెక్టార్ జి.వెంకటనాయుడు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

రాప్తాడు, నవంబర్ 4 ప్రభాతవార్త

పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వనరులు సమకూరాలంటే కొత్త కొత్త ఆవిష్కరణలు అవసరమవుతాయని ఇది శాస్త్రీయ ఆలో చనతోనే సాధ్యమవుతుందని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొ. జి.వెంకట నాయుడు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గొల్లపల్లి వద్ద గల మాం టిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరిందని ఇంతటి జనాభాకు తగు అవసరాలను తీర్చే వనరులు మాత్రం చాలా పరిమితంగా ఉన్నాయని అన్నారు. నేటి మానవుడు ప్రకృతిని తన అవసరాలకు మించి ఉపయోగిం చుకో వడం వల్ల భూతాపం పెరిగి అతి వృష్టి అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డా యని అన్నారు. అనంతరం రెక్టార్ మండల స్థాయి ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరి ంచా రు. విద్యార్థులలో సృజ నాత్మ కత ఎంతో అవసరమని అది వారిని భవి ష్యత్తులో ఉన్నత స్థాయికి చేర్చగలదని జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ అన్నారు. మండల స్థాయి చెకుముకి సంబ రాలు జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 272 జట్లుగా 816 మంది విద్యార్థులు పాల్గొన్నారని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. ప్రతి మండలం నుంచి జిల్లా స్థాయికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఒక జట్టును, ప్రైవేట్ పాఠశాల నుంచి ఒక జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయులు పక్కిరయ్య, పూజిత, విగ్నేష్, దశరథ్ శేఖర్, కవిత, రజిని, నారాయ ణరెడ్డి, హంపాపురం జడ్పీహెచ్ఎస్, హెచ్ఎం లక్ష్మిరెడ్డి జెవివి రాప్తాడు మండల నాయకులు తిప్పే స్వామి, శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవాలనే ఎపిఎస్‌డబ్ల్యూ ఆర్ఇఐఎస్ పూర్వ విద్యార్థులకు సువర్ణావకాశం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో (ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐ) ఏ సంవత్సరం అయినా చదివి ఇంటరిర్మడియెట్ పాస్ అయ్యి వెళ్లిన విద్యార్థులు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కావాలి అనుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి విద్యార్థులకు ప్రభుత్వం వారు సువర్ణావకాశం కల్పించారు. కోచింగ్‌లో ఇటువంటి విద్యార్థులకు ఉచిత నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌తోపాటు పూర్తిగా ఉచిత భోజన సదుపా యాలతో డా.బిఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ విజయవాడలో ఉచిత నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వబడునని ఉమ్మడి జిల్లాల సాంఘీక సంక్షేమ గురుకులా విద్యాలయాల జిల్లా సమన్వయాధికారి కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలి యజేశారు. ఇతర వివరాలకు 9949354106లో సంప్రదించాలని సూచించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కూడేరు, నవంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆల యం ఆవరణములో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ అనంతపురం పార్లమెంట్ ఇంచార్జ్ సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య హాజరయ్యా రు. బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సంస్థాగత సమావేశం ఘనంగా నిర్వహించారు. ఓలేటి రత్నమయ్య మాట్లా డుతూ.. మండల స్థాయిలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం, ప్రతి పోలింగ్ బూత్‌లో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీలు నియమించడం, మీడియా సెల్ కన్వీనర్, కో కన్వీనర్లను నియమించడం అత్యవసరమని సూచించారు. అనంతరం ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఇంటికి వెళ్లి స్వదేశీ వస్తువుల వినియోగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని పార్టీనాయకులను ఆదేశించారు. స్వదేశీ వస్తువుల వాడకం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించగలరని సూచించారు. బిజెపి సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు, బిజెపి దళిత మోర్చా నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్, బీజేవైఎం నాయకులు యుగంధర్ రెడ్డి, అరవకూరు రాము, నారాయణపురం హనుమంత్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఉదిరిపికొండ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనంత సాగర్ కాలనిలో కోటిసంతకాల సేకరణ

బుక్కరాయసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని అనంత సాగర్ కాలనిలో శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలోమెడికల్ కాలేజ్‌లను ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 18 నెలలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీలను మరచి ప్రజలను మరొక్కసారి మోసం చేశారన్నారు .ప్రజలను బురిడి కొట్టించడంలో ఆయనకు ఆయనేసాటి,శింగనమల నియోజ కవర్గంలో కూటమి నాయకులు మట్టి మాఫియా, ఇసుకదందాలు ఎక్కవైనా యన్నారు.మెడికల్ కళాశాలలను ప్రవేటీకర ణచేసి పేదలకు వైద్య సేవలను దూరంచేయడానికి పూనుకున్నారు.కూటమి ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు పరిచేలా ఒత్తిడి తెస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు వరలక్ష్మి,ముత్యాలుశీనా,బుల్లే రాజా, కప్పల సూరి,బిసి సెల్ మండల అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ,జిల్లా ఎస్సీ సెల్ జిల్లా సనరల్ సెక్రటరి వరికూటి కాటమయ్య, శేషానందరెడ్డి, గాంధీనగర్ ఆదినారాయణ, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కుళ్ళాయ మ్మ,పవన్ సాయి,నారాయణరెడ్డి, మారు తి, వెంకటాపురం సత్తి,రఘు,అంజి తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## వయోజనలకు అక్షర జ్ఞానాన్ని అందించటమే లక్ష్యం

### - శిక్షణా తరగతుల్లో ఎంపీడీఓ తేజోష్ణ



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీడీఓ తేజోష్ణ.



ఉల్లాస్ అక్షర ఆంధ్ర పుస్తకాలను ఆవిషకరిస్తున్న దృశ్యం.

పామిడి, నవంబర్ 04 ప్రభాతవార్త

వయోజనులకు అక్షరాలను దిద్దిస్తూ వారికి అక్షర జ్ఞానాన్ని అందించటమే ఉల్లాస్ అక్షర ఆంధ్ర లక్ష్యం అని ఎంపీడీఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జ్యోతీ మండల సమైఖ్యలో మంగళవారం విఓఏలు, ఫీల్డు అసిస్టెంట్లు, వాలంటరీలకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ తేజోష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోజనుల అక్షరాస్యతను మెరగు పరచటానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అక్షర ఆంధ్ర పేరుతో అమలు చేస్తోందని తెలిపారు. జీవితాంతం నేర్చుకునే అవకాశాల కల్పనే ఉల్లాస్ అంటూ వాలంటరీలు, ఉపాధ్యాయులు, విదాసంస్థల పాత్ర కీలకం అన్నారు. ప్రతి గ్రామంలో గుర్తించిన నిరక్షరాస్యులకు వాలంటరీలు క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతపై శిక్షణ ఇస్తూ వారిని సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ లక్ష్మినారాయణ, ఏపీఎం నల్లప్ప, ఏపిఓ ఆధినారాయణమ్మ, సీసీలు, విఓఏలు, ఫీల్డు అసిస్టెంట్లు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## బూదేడు, మార్తాడులో పంటల పరిశీలన.. రైతులకు మార్గదర్శకాలు..

గార్లదిన్నె నవంబర్ 04ప్రభాత వార్త:



రైతులతో పంటల పరిస్థితిపై చర్చిస్తున్న ఆత్మా పీడీ పద్మలత.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గార్లదిన్నె మండల కేంద్రంలోని బూదేడు మరియు మార్తాడు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించారు. అనంతపురం జిల్లా వనరుల కేంద్రం (దీళిది) నుండి ఆత్మా పీడీ పద్మలత రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల పరిస్థితిని పరిశీలించారు.కంది, వరి పొలాలను పరిశీలించిన ఆత్మా పీడీ పద్మలత మాట్లాడుతూ కంది పంటలో మరూక పురుగు, పెంకు పురుగు (అష్ వీవిల్) తీవ్రంగా కనిపిస్తున్నాయని తెలిపారు. లద్దె పురుగు మొదటి దశలోనే నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచించారు. ఇందుకోసం వేపనూనె 5 మి.లీ లేదా క్లోరి పైరిపాస్ 2.5 మి.లీనే ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. పురుగు తీవ్రత ఎక్కువైతే స్పైనోసాడ్ లేదా ఫ్లుబెండమైడ్ మందులను వినియోగించాలన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు, సబ్సిడీలు, రైతులకు అందుబా టులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, డిఆర్సి ఏఓలు రుమానా బేగం, లక్ష్మీనరసింహ, ఏఈవో హరి, రైతు సేవా కేంద్రం సిబ్బంది శిరీష, నరేంద్ర, మహేశ్వరి, శశిధర్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు..

**CHANGE OF NAME**

I, SHAIK SHAKEERA W/o. Shaik Vali, Residing at D.No. 19/259, Mominabad, Guntakal Town, Anantapur District, AP - 515801. I have changed my name from SHAIK SHAKEER (Old Name) to **SHAIK SHAKEERA** (New Name) This is for all purposes.

**CHANGE OF SUR NAMES**

I, **PAIPATI RAJITHA (Old Name)** W/o Hindu Sekhar Reddy Paipati, Resident at D.No. 12-3-521, Jesus Nagar Before Trellis School, Anantapur-515001. A.P. I have Changed my Name as **PATEEL RAJITHA (New Name)** W/o Pateel Hindu Sekhar Reddy Here After My Name is Known As **PATEEL RAJITHA (NEW NAME)** W/o Pateel Hindu Sekhar Reddy.

## మాజీ మంత్రి ఆర్కె రోజా, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జెసి పవన్ రెడ్డికి వెడ్డింగ్ ఇన్విటేషన్



వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 4 ప్రభాతవార్త

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన సో దరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రె డ్డి కూతురి వివాహానికి రావాలం టూ మాజీ మంత్రి ఆర్కె రోజా, పటాన్ చెరువు గూడెం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జెసి పవన్ రెడ్డి లను ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లో వారివారి నివా సాలకు వెళ్లిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెడ్డింగ్ ఇన్విటే షన్ అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు.

## కిమ్స్ సవేరాలో అరుదైన శస్త్ర చికిత్స

### - 3 ఏళ్ల బాలుడిని రక్షించిన కిమ్స్ సవేరా వైద్యులు



చిన్నారితో సవేరా వైద్యులు

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

నగరంలోని కిమ్స్ సవేరాలో అరుదైన వైద్య చికిత్సను అంది ంచి 3 ఏళ్ల చిన్నారి ఆరోగ్యాన్ని కాపాడారు. కిమ్స్ సవేరా కన్సల్టెంట్ పిడియాట్రీ షన్ డాక్టర్లు మహేష్, మనోహర్ గాంధీ, మౌనిక, గిరిధర్, హరిప్రసాద్, సందీప్‌రెడ్డి, డాక్టర్ రవి శంకర్‌లు తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని తాడి పత్రికి చెందిన మూడేళ్ల బాలుడు న్యూమోనియా సమస్యతో కిమ్స్ సవేరాకు వచ్చారన్నారు. ఇక్కడ పరీక్షిం చగా న్యూమోని యాతోపాటు ఎడమ ఊపి రితిత్తి చుట్టూ చీము చేరినట్లు గుర్తించామన్నారు. దీంతో వీడియో అసిస్టెడ్ టోరగోస్కోపి (వాష్) అనే ప్రొసి జర్ నిర్వహించి అనంతరం మరో శస్త్ర చికిత్స చేసి ఊపిరి తిత్తులు, గుండె పనితనం పెంచి బాలుడి ప్రాణాలను కాపాడటం జరిగిందన్నారు. న్యూమోనియా చిన్న పిల్లలతోపాటు వృద్ధుల వరకు వస్తుందని, నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదంగా మారుత ంద న్నారు. సరైన సమయంలో న్యూమోనియాకి చికిత్స పొందాలని సూచిం చారు. కిమ్స్ సవేరాలో అంతర్జా తీయ స్థాయి అనుభవం ఉన్న వైద్యు లతోపాటు అత్యాధునిక పరికరాలు ఉన్నాయని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సిఇఓ శ్రీనివాస్ ప్రసాద్, హబీబ్ రాజా, సిఓఓ సిద్దారెడ్డి పేర్కొన్నారు.

## జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



పోటీలలో గెలుపొందిన వారిని అభినందిస్తున్న దృశ్యం

కూడేరు, నవంబర్ 4 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో 8, 9, 10వ పాఠ శాల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిం చడానికి పోటీ పరీక్షలను మండల స్థాయి లో జెవివి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి నిర్వహించా రు. ఈ పోటీ పరీక్షలో కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్, కూడేరు జడ్పీ హై స్కూల్, కూడేరు కేజీబీవీ విద్యార్థులు వ్రాయగా కూడేరు జడ్పీ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందారు. వీరు నవంబర్ 23న జరిగే జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్య సేవలకు ఆశా వర్కర్లు వెన్నెముక.. డాక్టర్ నారాయణ స్వామి



మాట్లాడుతున్న ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణ స్వామి

.గార్లదిన్నె, నవంబర్ 04 ప్రభాతవార్త:

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) లో మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం) ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణ స్వామి మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకలని పేర్కొన్నారు.ఆశా వర్కర్లు తల్లి-శిశు ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, పిల్లల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి నియంత్రణ, టీకా కార్యక్రమం, పోషణ వంటి అంశాలపై గ్రామాల్లో ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.రాబోయే ఆరోగ్య సర్వేలు మరియు శిబిరాల నిర్వహణపై మార్గదర్శకాలు అందించారు.ప్రభుత్వం ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, సేవలను గ్రామస్థాయికి చేరవేయడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆశా వర్కర్లు ప్రస్తావించిన సమస్యలు, సూచనలు స్వీకరించిస్పందించారు. సమావేశంలో గార్లదిన్నె, ఎర్రగుంట్ల పీహెచ్సీల వైద్యాధికారులు ఉదయ్ కుమార్, దిలీప్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **258 to 264//15th FC/General Funds / SAC/2025-26/TO** |
| 2. | Scope of work | Providing of CC Drain and CC Road and Supply and delivery of Chlorine gas Construction of Pink Toilet in Anantapuramu Municipal Corporation |
| 3. | No. of Works | **7 Nos.** |
| 4. | Estimate Cost | **Rs. 9.95 to 40.00 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ ***https://tender.apeprocurement.gov.in***

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

## హేంజేరు సిద్దేశ్వర స్వామి సన్నిధిలో కలెక్టర్ విశేష పూజలు

### పాల్గొన్నఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



సిద్దేశ్వరుని సన్నిధిలో కలెక్టర్



విశిష్టతను పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం నవంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హింజేరు సిద్దేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ల సమక్షంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు,ఆలయ అర్చకులు కలెక్టర్ మరియు ఎమ్మె ల్యే, మాజీ ఎమ్మెల్సీ లకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సిద్దేశ్వర స్వామి పూజల అనంతరం చెలు భైరవేశ్వర, దొడ్డేశ్వర స్వామి, మరియు సోమేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించారు. అనంతరం ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా దేవాలయంలో సిద్దేశ్వ రస్వామి ఫోటోలను గుర్తుగా న్యాయవాది అరవింద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎల్ ఎస్ ఏ ఈ ఈ స్వరూప్ కుమార్, ఆర్డిఓ ఆనంద్ కుమార్, వెలుగు పీడీ నరసయ్య, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, సి ఎస్ డి టి నవీన్ కుమార్,ఎంపీడీవో రామారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వ్యవ సాయ అధికారి మంజునాథ్, ఏవో ఆరాధ్య, తదితరులు పాల్గొ న్నారు. అదేవిధంగామండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండ అధ్యక్షుడు గణేష్,ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, జడ్పిటిసి పిఆర్ మూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజ కవర్గ అధ్యక్షుడు జయకుమార్, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కోకన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, సీనియర్ నాయ కులు కుమారస్వామి, తిప్పజ్జ, మాజీ ఎంపిటీసీ శివకుమార్, ఓంకార్ స్వా మి, తిమ్మయ్య, డీలర్ గౌడ, యువ: నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, జనసేన నాయకుడు సింగల్ విండోడైరెక్టర్ డాక్టర్ ధనంజయ, పార్లమెంట్ తెలుగు యువతఉపాధ్యక్షుడు రఘు, గోపి యాదవ్, డీలర్ తిరుమలేష్, రమేష్,ఎఫ్ ఎ గౌడరంగప్ప, డీలర్ల సంఘ అధ్యక్షుడు తిప్పే స్వామి, ఉపా ధ్యక్షుడు స్టూడియో హనుమంతు, చెరువు సంఘం అధ్యక్షుడు శ్రీఈర మల్లప్ప, సీతారామప్ప, గోపి యాదవ్ ప్రభాకర్,ఆర్కాలజికల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఆర్డిటి స్టేడియం లో ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. మంగళవారం ఆర్డిటి క్రీడా గ్రామంలో వివిధ శాఖల అధికారులతో రెవెన్యూ క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోల, ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, జిల్లా అధ్యక్షులు ఆర్యన్ దివాకర రావు, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ,సత్య సాయి జిల్లా అధ్యక్షులు మధు నాయక్, ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్, జిల్లా రెవెన్యూ క్రీడల్లో మరియు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి , మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులను తెలుసుకొని నేటి సాయంత్రంలోగా అన్ని పనులను సంబంధిత శాఖ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి వసతి భోజన సౌకర్యాలు నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులు, ప్రోటోకాల్, పోలీసు భద్రత, ట్రాఫిక్ మళ్లింపులు వివిధ జిల్లాల నుంచి వచ్చే వారికి రాత్రి బస సౌకర్యం తదితర అంశాలపై సమీక్షిస్తూ పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తొలిసారి రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం ప్రధాన కేంద్రంలో ఉన్న ఆర్డిటి మైదానంలో పెద్ద ఎత్తున రెవెన్యూ క్రీడలు కార్యక్రమం నిర్వహణ చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు మంచి వసతి, భోజనం ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. క్రీడల నిర్వహణ ఏర్పాట్లలో అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఎలాంటి లోటు పాటు కు తావివ్వకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉమ్మడి జిల్లాల అధికారులు. సమన్వయంతోబాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని 108 అంబులెన్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న ఉద్యోగులకు రవాణా సదుపాయం కల్పించాలని రమణ శాఖ అధికారిని ఆదేశించారు. మున్సిపల్, పంచాయితీ, అగ్నిమాపక విపత్తు నిర్వహణశాఖ, జిల్లా క్రీడా సాధికారత సంస్థ తదితర శాఖల ద్వారా పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్ఓల సూచనలనుపాటిస్తూపనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీసీఎల్ఏ జయలక్ష్మి తో పాటు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులుఅనగాని సత్యప్రసాద్ , ఉమ్మడి జిల్లా మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాలకుఆహ్వానించి నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలో సంపూర్ణ సహకారాలతో కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం సభా వేదిక, క్రీడల నిర్వహణల మైదానాలు, ఉద్యోగ క్రీడాకారుల వసతి భోజన సదుపాయాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.



రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు విజయవంతం చేయాలి కలెక్టర్

## పంట పొలాలను సందర్శించని అధికారులు

### అవగాహన లోపంతో రైతులకు నష్టాలు

ఆత్మకూరు నవంబర్ 4 ప్రభాతవార్త

వ్యవసాయాధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ఎల్లప్పు డు అందుబాటులో ఉంటూ పంటల సాగులో పలు సలహాలు, సూచనలు చేయవ లసిన వారు ఆఫీస్లకే పరిమితం అవుతున్నారనే విమర్శలు వినిపి స్తున్నాయి.మండలంలో పంటల సాగుపై రైతులకు అవగాహ న కల్పించడ ంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పంటలపై అవగాహన లేక దిగుబడి సాధించడంలో రైతులు వెనుకబడిపోతున్నామని తెలిపారు.కొత్త సాంకేతిక పరిజ్ఞా నాలు,మెరుగైనా వ్యవసాయ పద్ధతులు,లేదా ఎరువులు, పురుగుమందులు వంటి వాటిపై అధికారులు నుంచి సరైన సమాచారం అందిడం లేదని,మంచి నాణ్యమైన విత్తనా లు,ఎరువులు వాడల్లో తెలియపరచడంలో అధికారులు శ్రద్ధ వహించడంలేదని రైతులు విమర్శులు చేశారు.ప్రతి వారం ప్రభుత్వం ఆదేశాలు మేరకు వారంలో ఒకరోజు పొలం బడి కార్యక్రమంలో భాగంగా రైతులు సాగుచేసిన పంటలును సందర్శించి వాటికి అవసరమైయే క్రిమిసంహారక మందులు,రసాయన ఎరువులు ఏవి వాడాలో రైతులకు తెలియజేసి దిగుబడి పెంచడంలో రైతులకు తోడ్పాటు చేయవలసిన అధికారలు తమ కార్యాలయానికే పరిమితం అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. మండలంలో కంది,ఆముదం,పప్పుశెనగ,వ్యవసాయ బావుల కింద టమోట,మిరప,అనప,అరటి పంటలు సాగుచే శారు.ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని,కొన్ని పంటలకు తెగుళ్లు అధికంగా ఉన్నాయి,అవగాహన కల్పించే వారు లేక వ్యవసాయ మందుల షాపు యజమానులపై ఆధారపడాల్సి వస్తుంది. వారు చెప్పిన మందులనే పంటలపై పిచికారి చేసే పరిస్థితి దాపు రించిందని,ఫలితం మాత్రం ఉండదని ,తెగుళ్ల నివారణ కాక రైతులు పరి స్థితి దయనీయంగా ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంపరుస్తూన్నారు. వ్యవసాయా ధికారులు రైతులకు ,ప్రభు త్వానికి వారధిగా ఉండి ప్రభు త్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలుపై అవగాహన,ఖరీఫ్,రబీ కాలంలో రైతు లు ఏఏ పంటలు సాగుచే యాలి,ఏ విధంగా అధిక దిగుబడులు సాధించాలి,వాటికి వ్యాపించే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించాలి.కాని మండల వ్యవసాయాధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.రబీలో సాగు చేసిన పప్పు శెనగ ఇటీవల కురిసిన వర్షాలకు పంట తీవ్రంగా నష్టపోయింది ,తెగులు కూడా పంటకు సోకిందని వాటిపై ఏ మందులు వాడాలో తెలియజేసేవారే లేరని,దీంతో రైతులు నష్టాల పాలవడం ఖాయ మని, పెట్టుబడులు కూడా రావని మదనపడుతున్నారు.ఇప్పటికైనా వ్యవసా యాధి కారులు స్పందించి పంట పొలాలను పరిశీలించి రైతులకు పొలాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



తెగుళ్లకు దెబ్బతిన్న పప్పు శెనగ పంట

## 33వ నెంబర్ రేషన్ షాపును తనిఖీ చేసిన డిఎస్ఓ

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని గుంజర్ పేటలోనున్న రేషన్ షాప్ డీలర్ 33 నెంబర్ రేషన్ షాపును మంగళవారం డీఎస్ఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. వినియోగదారులకు ఇస్తున్న నిత్యవసర సరుకులను తక్కువ తూకాలు వేసి ఇస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నందున ఈ తనిఖీలు నిర్వహించామన్నారు.

ఈ తనిఖీలు నిర్వహించగా బియ్యం, జొన్నలు, చక్కెర విని యోగదారులకు తక్కువ ఇస్తున్నారని ఈ తనిఖీలు వెలుగు చూసేయన్నారు. ఈ తని ఖీలను జిల్లా కలెక్టర్ కు తెలియజేసి తదుపరి చర్యలను చేపడతామని ఆయన అన్నారు. ఈ తనిఖీలో అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సి ఎస్ డి టి, వీఆర్వో పాల్గొన్నారు.

33 వ నెంబరు రేషన్ షాపు ను తనిఖీ చేసిన డిఎస్ఓ



## విద్యార్థులకు సృజనాత్మకత అవసరం

### - జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు అరుణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

విద్యార్థులకు సైన్స్ తో కూడిన సృజనాత్మకత ఎంతో అవసరమని దీని ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరవచ్చని జీవశాస్త్రం ఉపాధ్యా యు రాలు అరుణ పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో మం గళవారం కె.ఎస్.ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థా యి చెకుముకి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ ఆలోచ నలతో కూడిన విద్యాభ్యాసం ఎంతో అవసరమని అలాంటి వారు మాత్రమే జీవితం లో ఉన్నత స్థాయిలో రాణించగలుగుతున్నారని ఆమె అన్నారు. ప్రపంచంలో ఎంతోమంది విద్యావంతులు ఉండగా అత్యున్నతమైన నోబుల్ బహుమతులు కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయంటే దాని అర్థం వారు ప్రయోగా త్మకంగా ఆలోచించి రాణించగలిగారని చెప్పవచ్చునని అన్నారు. కావున విద్యార్థులు ఇప్పటినుండే సృజనాత్మకతతో కూడిన సైన్స్ పట్ల ఆసక్తి కనబర చాలని ఆమె తెలియజేశారు. ఈరోజు జరిగిన మండల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమంలో అనంతపురం నగరం, రూరల్ ప్రాంతం నుండి 52 జట్లుగా156 మంది విద్యార్థులు పాల్గొన్నారని నగర అధ్యక్ష కార్యదర్శు లు కెఎన్ఎస్ ప్రసాద్ రెడ్డి, సాకె తిరుమల్ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు నారాయణప్ప, కోశాధికారి రామిరెడ్డి, నాయకులు రామకృష్ణ, లక్ష్మినారాయణ, ప్రసాద్, ముత్యాలు మారన్న, సమత నాయకురాలు నాగరత్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు అరుణ

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, నవంబర్ 04, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసాని ఇవ్వడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారిని ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొంత ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై ఆస్పత్రికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఇబ్బంది పడుతున్న పలు కుటుంబాలకు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను అందజేశారు. పుట్టపర్తి మండలం నిడిమామిడి కి చెందిన శాంతమ్మకు రూ 88, 729 ల చెక్కును ,ఆమడగూరు మండలం తుమ్మల పంచాయతీకి చెందిన కుంచే ఆనంద్ కు రూ. 58631 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని తెలిపారు. సొంత రక్త సంబం ధీకులు కూడా ఆర్థిక సహాయం చేయడానికి వెనుకాడుతున్న ఈ రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి ఆదుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఆపదలో సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

## ఆసక్తి కరంగా ఆంధ్ర పాండిచ్చేరి మ్యాచ్

### - ఆరు వికెట్లు తీసి విజృంభన కృష్ణ యాదవ్ - ఆల్ రౌండ్ షో కనబర్చిన ఏఎస్ఎన్ రాజు

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా కల్నల్ సికె నాయుడు ట్రోఫీ మ్యాచ్ 3వ రోజు ఆసక్తి కరంగా కొనసాగింది. 3వ రోజు బ్యాటింగ్‌ను ప్రారంభించిన ఆంధ్ర జట్టు 341 పరుగులు సాధించి 9 వికెట్లు కోల్పోయి మ్యాచ్‌ను డిక్లెర్ చేసింది. పాండిచ్చేరి భౌలర్ కృష్ణ యాదవ్ విజృంబించి ఆరు వికెట్లు తీశారు. ఆంధ్ర జట్టులో ఏఎస్ఎన్ రాజు 50 పరుగులు సాధించి అనంతరం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రతిభను కనబర్చారు. 3వ రోజు ఆంధ్ర డిక్లరేషన్ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పాండిచ్చేరి జట్టు 4 వికెట్లు కోల్పోయి 37 పరుగులు సాధించింది. బుధవారం చివరి రోజు కావడంతో మ్యాచ్ ఫలితంపై ఉత్కంఠత ఏర్పడింది. 3వ రోజు మ్యాచ్‌లను ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డి, ఏసిఏ ప్రతినిధులు శివకుమార్, ఆదిత్యవర్మ, నిరంజన్ తదితరులు పర్యవేక్షించారు.




ఆరు వికెట్లు తీసిన కృష్ణ యాదవ్



ఆల్ రౌండ్ షో కనబర్చిన ఏఎస్ఎన్ రాజు

## బాబా ఉత్సవాలకు పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం కల్పించండి - పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి రూరల్ నవంబర్ 04 ప్రభాతవార్త

త్వరలో ప్రారంభం కానున్న సత్యసాయి జయంతి ఉత్సవాలకు పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకాతిరుమలరావు ను కోరారు. మంగళవారం పుట్టపర్తికి వచ్చిన ఎండిని ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్లో సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ తో కలిసి ఆయనను కలిశారు. యండి కి పూలగుచ్ఛం అందించి శాలువాద సత్కరించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జర గనున్నా యని అందుకు తగ్గట్టుగా బస్సులు నడిపి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చర్యలు తీసు కోవాలన్నారు. రాష్ట్రం లో ని అన్ని నగరాలతో పాటు హైద రాబాదు చెన్నై బెంగ ళూరుకు అదనపు బ స్సు లు నడపాలని కోరారు. అంతకుమునుపు జి ల్లా ఆర్ఎం మధుసూదన్ ీపో మేనేజర్ ఇనాయ తుల్లా, ట్రస్ట్ ప్రతినిధులు యం డికి స్వాగతం పలికారు.



యం డి ని కలిసిన ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె, ఆర్జే రత్నాకర్.

## ఏసిఎ వన్‌డే జట్టుకు జిల్లా నుంచి నలుగురు క్రీడా కారులు ఎంపిక



దత్తారెడ్డి



కమిల్



మల్లికార్జున



: అర్జున్ థెండుల్‌కర్

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ వండే జట్టుకు జిల్లా నుంచి నలుగురు క్రీడా కారులు ఎంపికయ్యారు. బిసిసిఐ ఆధ్వర్యంలో జరగనున్న ఇంటర్ స్టేట్ వన్‌డే మ్యాచ్‌కు జిల్లా నుంచి దత్తారెడ్డి, మల్లికార్జున, కమిల్‌లు ఎంపిక కాగా స్టాండ్ బాయ్‌గా అర్జున్ థెండుల్‌కర్‌లను ఎంపిక చేశారు. నవంబర్ 9న బరోడాలో జరిగే ఇంటర్ స్టేట్ మ్యాచ్‌లో ఏసిఏ తరుపున వీరు ఆడనున్నారు. పలు టోర్నీలలో అత్యధిక ప్రతిభను కనబర్చుతుండటంతో వీరి ప్రావిణ్యాన్ని గుర్తించి వన్‌డే జట్టుకు ఏసిఏ ఎంపిక చేసింది. జిల్లా నుంచి నలుగురు క్రీడా కారులు వన్‌డే జట్టుకు ఎంపిక కావడం పట్ల ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డి వారిని అభినందించారు.